# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in    ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 02    సంచిక : 192    ఆదివారం    22- 03 - 2026    పేజీలు : 8    వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


# ఏపీ పారిశ్రామిక రంగంలో మరో ముందడుగు



**అమరావతి, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో గొప్ప ముందడుగు పడింది. ఏపీ పారిశ్రామిక ప్రస్థానంలో ఆర్సెలార్ మిట్టల్ – నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలవబోతుంది. గత 21 నెలల కూటమి ప్రభుత్వ కృషితో ఈ భారీ ప్రాజెక్టు సాకారం కాబోతోంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఏర్పాటు కానున్న ఈ ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చేయనుంది.

**భారీ పెట్టుబడి .. ఆర్థిక వృద్ధి**

సుమారు రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటి. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నక్కపల్లి, పాయకరావుపేట, చుట్టుపక్కల ప్రాంతాల యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఉక్కు కర్మాగారం వస్తే దానిపై ఆధారపడే వందలాది చిన్న తరహా పరిశ్రమలు చుట్టుపక్కల ఏర్పడతాయి. తద్వారా పరోక్ష ఉపాధి భారీగా పెరుగుతుంది. ఆర్సెలార్ మిట్టల్ – నిప్పాన్ స్టీల్ సంస్థలు ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సంస్థలు అత్యంత ఆధునికమైన, పర్యావరణహితమైన సాంకేతికతను ఇక్కడ ఉపయోగించనున్నాయి.

**23న భూమిపూజ..**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో కలిసి ఈనెల 23వ తేదీన (సోమవారం) భూమిపూజ చేయనున్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**పారిశ్రామిక రంగంలో కొత్త అధ్యాయం..**

గత 21 నెలలుగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన పారిశ్రామిక విధానాలు, సులభతర వాణిజ్యం వేగవంతమైన అనుమతుల వల్లే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కింది. విశాఖపట్నం పోర్టుకు సమీపంలో ఉండటంతో ముడిసరుకు రవాణా , ఎగుమతులకు ఈ ప్రాంతం వ్యూహాత్మకంగా చాలా కీలకం. ఈ ప్రాజెక్టు ఒక ఫ్యాక్టరీ మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్‌ను 'భారతదేశ ఉక్కు రాజధాని'గా మార్చే దిశగా వేసిన బలమైన అడుగని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.



## ఉన్నం హనుమంతరాయ చౌదరి మరణం తీరని లోటు..


**అమరావతి, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మరణం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా స్పంది స్తూ.. 'టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మరణ వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. నిబద్ధతతో, క్రమ శిక్షణ తో ప్రజల కోసం పనిచేసిన నాయకుడిగా ఆయ న ఎప్పటికీ గుర్తుండిపోతారు. పార్టీ బలోపే తాని కి, ప్రజల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. ఆయన మరణం పార్టీకి, కు టుంబ సభ్యులకు తీరని లోటు. ఆ ఆయన కు టుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలి యజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని ప్రార్థిస్తున్నాను' అని ట్వీట్ చేశా రు. ఉ న్నం హనుమంతరాయ చౌదరి కొంతకా లంగా ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు తు న్నారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మార్క్ ఫెడ్ చైర్మన్‌గా విధులు నిర్వహించారు. 2014–2019 మధ్య కల్యాణ దుర్గం ఎమ్మెల్యేగా పని చేశారు. కొంత కాలం ఉమ్మడి అనంతపురం జిల్లాలో టీడీపీ అధ్యక్షుడిగా కొనసాగారు. అ లాగే, రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడిగా పదేళ్ల పాటు పనిచేశారు. సర్పంచ్ స్థాయి నుంచి ప్రస్థా నం మొదలు పెట్టిన ఆయన ఎమ్మెల్యేగా ఎది గారు.



## కేంద్రం కీలక నిర్ణయం..

### కమర్షియల్ గ్యాస్ సరఫరా 20శాతం పెంపు

**ఢిల్లీ, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పలు రాష్ట్రాలకు కేంద్ర పెట్రోలియం సహజ వాయువుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ నీరజ్ మిట్టల్ లేఖ రాశారు. రాష్ట్రాలకు అదనంగా మరో 20శాతం కమర్షియల్ గ్యాస్ అందించనున్నట్లు ప్రకటించారు. ఈనెల 23వ తేదీ నుంచి అదనంగా 20 శాతం కమర్షియల్ గ్యాస్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల 10శాతం కమర్షియల్ గ్యాస్ సరఫరాను కేంద్రం పెంచిందని నీరజ్ మిట్టల్ స్పష్టం చేశారు. తాజాగా మరోసారి 20 శాతం పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుందని తెలిపారు. హోటల్స్, రెస్టారెంట్లు, దాబాలకు గ్యాస్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను సూచించారు. పారిశ్రామిక క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్, పాడి పరిశ్రమ, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా స్థానిక సంస్థలతో నడిపించే రాయితీ క్యాంటీన్లు, అవుట్‌లెట్లు, కమ్యూనిటీ కిచెన్‌లకు సరఫరా అయ్యేలా చూడాలని ఆయా రాష్ట్రాలకు నీరజ్ మిట్టల్ సూచించారు.



## ఇరాన్ అధ్యక్షుడికి ఫోన్..

### ఆ దాడులను ఖండించిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్ – ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 22వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇరాన్ తీవ్రంగా నష్టపోతోంది. అయినప్పటికీ వెనక్కు మాత్రం తగ్గటం లేదు. మిస్సైల్స్, డ్రోన్లతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాల్లో ఉన్న అమెరికా ఎయిర్ బేస్‌లపై దాడులు చేస్తోంది. ఈ యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆ ప్రభావం ప్రపంచ దేశాలపై పడింది. చమురు, గ్యాస్ కొరతతో ఇండియాలో కూడా సంక్షోభం నెలకొంది.

**ఇరాన్ అధ్యక్షుడికి మోదీ ఫోన్..**

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌కు ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆయనతో చర్చించారు. ఇరాన్‌లోని మౌలిక స్థావరాలపై దాడులను ప్రధాని మోదీ

2 లో

## జగన్ హయాంలో ఏపీకి ఆర్థికంగా నష్టం: రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఏపీ ఆర్థికంగా చాలా నష్టపోయిందని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో జరిగిన పొరపాట్లను తమ ప్రభుత్వంలో సరిచేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఈరోజు(శనివారం) అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.4 కోట్లతో ఇంద్రపుష్కరిణి పున:నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. అరసవల్లి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

**అరసవల్లి ఆలయంలో అభివృద్ధి పనులు..**

అరసవల్లి ఆలయంలో రూ.4 కోట్లతో మాస్టర్ ప్లాన్‌లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. రథసప్తమి వేడుకలు రాష్ట్ర పండుగగా నిర్వహించామని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రసాదం స్కీమ్‌లో అరసవల్లి నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. రూ.4 కోట్లతో పుష్కరిణి అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని వివరించారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌ను అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్గిల్ పార్క్ అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## తిరుమలలో అత్యాధునిక పరికరాలతో ఆహార నాణ్యత పరీక్షలు: మంత్రి సత్యకుమార్

**తిరుమల, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుమలలో ప్రతిష్టాత్మకంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ల్యాబ్‌ని సీఎం చంద్రబాబు ప్రారంభించారని ఏపీ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన దురదృష్టకరమైన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని 2024లో ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐతో ఏపీ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు. విశాఖపట్నం, గుంటూరు, తిరుపతిలో స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కి అదనంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ప్రస్తావించారు. ఈరోజు(శనివారం) తిరుమలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కొద్దికాలం వ్యవధిలోనే తిరుమలలో



పరిశోధన శాలను ప్రారంభించామని తెలిపారు. ఈ పరిశోధనశాలలో అనేక పరీక్షలు చేసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. పాలు, నెయ్యి, నూనెతో పాటు ముడి సరుకుల నాణ్యతను పరీక్షించవచ్చని చెప్పుకొచ్చారు. రూ.25 కోట్లతో నిర్మించిన ఈ పరిశోధన శాలలో అత్యాధునిక పరికరాలు ఉ న్నాయని వెల్లడించారు. ఎన్‌ఏబీఎల్ అక్రిడిటేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ పరిశోధన

2 లో

## ఒడిశా సరిహద్దులో బస్సు దగ్ధం..

### 40 మంది ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన డ్రైవర్




2 లో

## రెచ్చిపోయిన కామాంధుడు..

### మతిస్తిమితం లేని బాలికలే టార్గెట్..!

**విజయవాడ, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన వెలుగు చూసింది. మతిస్తిమితం లేని బాలికలే లక్ష్యంగా కామాంధుడు రెచ్చిపోయాడు. చిన్నారులపై అత్యాచారం చేస్తూ కామవాంఛలు తీర్చుకున్నాడు. ఎట్టకేలకు పాపం పండి పోలీసులకు చిక్కాడు. ఈ ఘటన నగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కుటుంబం

2 లో

## తిరుమలలో అత్యాధునిక పరికరాలతో ఆహార నాణ్యత పరీక్షలు: మంత్రి సత్యకుమార్

శాల పని చేస్తోందని వివరించారు. అప్పటి వరకు అనాలిసిస్ జరుగుతునే ఉంటుందని తెలిపారు. మూడు నెలల్లో గుంటూరు, వైజాగ్‌లో పరిశోధన శాలలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో వివిధ ప్రాంతాల్లో 11 స్టేట్ ఫుడ్ ల్యాబ్‌లను ఆధునికీకరించామని అన్నారు. నాణ్యతలో ఎక్కడ రాజీపడబోమని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

## ఇరాన్ అధ్యక్షుడికి ఫోన్.. ఆ దాడులను ఖండించిన ప్రధాని మోదీ

తీవ్రంగా ఖండించారు. మౌలిక సదుపాయాలపై దాడులు చేయటం వల్ల ప్రాంతీయ స్థిరత్వం దెబ్బ తింటుందని, వరల్డ్ సప్లై చైన్‌కు ఆటంకం ఏర్పడుతుందని చెప్పారు. ఇరాన్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం ఆ దేశం తీసుకుంటున్న చర్యలను మోదీ ప్రశంసించారు. యుద్ధం మొదలైన తర్వాత ప్రధాని మోదీ ఇరాన్ అధ్యక్షుడికి ఫోన్ చేయటం ఇదే తొలిసారి కావటం గమనార్హం. యుద్ధం ఆపే ఆలోచనలో ట్రంప్..యుద్ధం కారణంగా అగ్రరాజ్యం అమెరికా అర్థికంగా భారీ నష్టాన్ని చవిచూడాల్సి వస్తోంది. దీనికి తోడు పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు సరఫరాకు ఎదురవుతున్న ఆటంకాలు సంక్షోభం స్థాయికి చేరుకుంటున్నాయి. ఇలాంటి సమయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఓ కీలక పోస్ట్ పెట్టారు. అమెరికా తన లక్ష్యాలకు చేరువ అయ్యిందని, మిలటరీ చర్యలకు ముగింపు పలికే ఆలోచనలో ఉన్నామని అన్నారు.

## ఒడిశా సరిహద్దులో బస్సు దగ్ధం.. 40 మంది ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన డ్రైవర్

**విజయనగరం, మార్చి 21:** విజయనగరం జిల్లా రామభద్రపురం సమీపంలో శనివారం తెల్లవారుజామున ప్రైవేట్ బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. ఒడిశాకు చెందిన రన్నింగ్ బస్సు టైర్ పేలి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. నిమిషాల వ్యవధిలోనే బస్సు పూర్తిగా దగ్ధమయ్యింది. అయితే, డ్రైవర్ అప్రమత్తతతో 40 మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు.ఒడిశా నుంచి వస్తున్న ఈ ప్రైవేట్ బస్సు రామభద్రపురం సమీపానికి చేరుకోగానే, ఒక్కసారిగా బస్సు టైర్ పేలిపోయింది. దాంతో టైర్ వద్ద మంటలు చెలరేగి, క్షణాల్లోనే అవి బస్సు మొత్తానికి వ్యాపించాయి. మంటలు గమనించి డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి వెంటనే బస్సును పక్కకు నిలిపివేశారు. ప్రయాణికులకు త్వరగా కిందకు దిగిపోవాలని హెచ్చరించడంతో, బస్సులో ఉన్న 40 మంది ప్రాణాలతో బయటపడ్డారు. వారంతా కిందకు దిగిన కొద్దిసేపటికే బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రయాణికులు సురక్షితంగా ఉన్నప్పటికీ, బస్సులోని వారి సామాగ్రి, ఇతర వస్తువులు మంటల్లో కాలిపోయాయి. స్థానికులు సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రెచ్చిపోయిన కామాంధుడు.. మతిస్తిమితం లేని బాలికలే టార్గెట్..!

నివాసం ఉంటోంది. వారికి మతిస్తిమితం లేని కుమార్తె ఉంది. చిన్నారిని ఇంటి వద్దనే ఉంచి పనుల నిమిత్తం తల్లిదండ్రులు అప్పుడప్పుడు బయటకు వెళ్తుంటారు. ఈ నేపథ్యంలో స్థానికంగా ఉంటున్న త్రినాథ్ అనే కామాంధుడి కళ్లు బాలికపై పడ్డాయి. ఎవరూ లేని సమయం చూసి చిన్నారిని బెదిరించి పలుమార్లు అత్యాచారం చేశాడు. విషయం ఇంట్లో చెబితే చంపేస్తానంటూ బెదిరింపులకు దిగేవాడు. నిస్సహాయ స్థితిలో త్రినాథ్ వేధింపులను బరించింది చిన్నారి. అయితే, అతని ఆగడాలు మితిమీరి పోవడంతో తల్లిదండ్రులకు విషయం చెప్పింది. అనుమానం వచ్చిన బాలిక తల్లిదండ్రులు అదే వీధిలో ఉంటున్న మతిస్తిమితం లేని మరో బాలికను విచారించారు. త్రినాథ్ అనే వ్యక్తి తనపైనా లైంగిక దాడికి పాల్పడ్డాడని బాలిక చెప్పడంతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు.దీంతో ఇరు కుటుంబాల సభ్యులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. విచారణ చేపట్టిన పోలీసులు బాలికలిద్దరినీ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అత్యాచారం జరిగినట్లు వైద్య పరీక్షల్లో డాక్టర్లు నిర్ధారించారు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు త్రినాథ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ ఘటన నగరవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. చిన్నారులపై లైంగిక దాడులు చేసే వారిని ఉపేక్షించవద్దని నగరవాసులు కోరుతున్నారు. త్రినాథ్‌ను కఠినంగా శిక్షించి మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

## జవ్వాది సతీష్ ఆధ్వర్యంలో మజ్జిగ, స్వీట్స్ పంపిణీ





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామానికి చెందిన మార్నింగ్ ట్రావెల్స్ అధినేత జవ్వాది సతీష్ సహకారంతో రంజాన్ పండుగ పురస్కరించుకుని గ్రామంలోని రైల్వేటేషన్ రహదారిలో ఈద్గా వద్ద భారీ ఎత్తున పాల్గొని ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు జవ్వాది సతీష్ 4000 మజ్జిగ ప్యాకెట్లు, 4000 స్వీట్ బాక్సు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మతపెద్ద నాయబ్ ముస్తఫా ప్రార్థనలలో సతీష్ నీ ప్రత్యేకంగా ప్రస్తావించి మంచి మనసుతో అల్పాహారం అందజేసిన సతీష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు గత సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా కూడా జవ్వాది సతీష్ మజ్జిగ ప్యాకెట్లు పెద్ద ఎత్తున పంపిణీ చేశారు.

## చేనేతపురి లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం




**వేటపాలెం, మార్చి 21(క్రైమ్ కౌంటర్):** చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ లో రూ.90 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులలో భాగంగా చేనేతపూరిలో సీసీ రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రామచంద్రుడు, చల్లారెడ్డిపాలెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, పాలపర్తి చంద్రశేఖర్, ఒట్టు వీరాంజనేయులు, నారాయణ శ్రీను, సలార్ బేగ్, వరం, పిన్ని బోయిన రమేష్, పులి వెంకటరావు, కొమ్మునుపోయిన పరిశుద్ధరావు, వెంకటేష్, వెంకట్రావు పిచ్చయ్య, రాఘవ, సుబ్బయ్య తదితర నాయకులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సీసీ రోడ్లు ఎంతో దోహదపడతాయని, ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వస్తాయని నాయకులు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదర, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు,





**పెద్దవడుగూరు, మార్చి21 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** రంజాన్ పండుగ సందర్భంగా 30 రోజులు క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తు ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీఐ,ఎస్సై



**పెద్దవడుగూరు, మార్చి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల ప్రజలకు, ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదినం సందర్భంగా పెద్దవడుగూరు, సిఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు,మాట్లాడుతూ త్యాగం, సహనం రంజాన్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకుంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు. అల్లా దయతో పెద్దవడుగూరు మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.

## వాడవాడలా రంజాన్ పండుగ ఉత్సవాలు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం:** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా రంజాన్ పండుగ ఉత్సవాలు శనివారం ఘనంగా ముస్లిం సోదరులు నిర్వహించారు. నెల రోజులు ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్షలు విరమించుకొని పెద్ద ఎత్తున ఈద్గాలలో ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఘనంగా రంజాన్ పండుగ ఉత్సవాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పెదకూరపాడు హెడ్ క్వార్టర్ లోని రైల్వేటేషన్ రహదారిలో ఈద్గా వద్ద పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించి అనంతరం దానధర్మాలు పేదలకు అందించారు. మత పెద్ద ముస్తఫా మాట్లాడుతూ ఈ పవిత్ర పర్వదినం మానవాళి అందరికీ శాంతి, సౌఖ్యం, ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని అన్నారు ఈ ప్రార్థనలో ముస్లిం సోదరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# పేదలకు వరం సీఎం సహాయనిధి ఎమ్మెల్యే ప్రవీణ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** నియోజకవర్గంలోని క్రోసూరు, పెదకూరపాడు మండలాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . రెండు మండలాల్లో 25 మంది లబ్ధిదారులకు 20,07,709 విలువైన చెక్కులను తమ చేతుల మీదుగా పంపిణీ చేసిన ఎమ్మెల్యే. అనారోగ్యం భారిన పడి చికిత్స పొందిన వారికి అండగా సీఎం



సహాయనిధి ఉంటుందన్న ఎమ్మెల్యే. పేదలకు భరోసాగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో కోసూరు మండల పార్టీ సీనియర్ నాయకులు కొండవీటి శీను, అమరావతి మాజీ మండల అధ్యక్షులు మల్లాది విష్ణు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# పేదలకు భరోసా సీఎం సహాయ నిధి ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : శనివారం పెదకూరపాడు నియోజకవర్గ గుంటూరు పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . నియోజకవర్గంలోని అచ్చంపేట, బెల్లంకొండ మండలాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే . రెండు మండలాల్లో 21 మంది మంది లబ్ధిదారులకు 9,01,256 విలువైన చెక్కులను తన చేతుల మీదుగా పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

అనారోగ్యం భారిన పడి చికిత్స పొందిన వారికి అండగా సీఎం సహాయనిధి ఉంటుందన్న ఎమ్మెల్యే. పేదలకు భరోసాగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం , పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు, బెల్లంకొండ మండల పార్టీ అధ్యక్షులు అక్కల రామిరెడ్డి, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు తదితరులు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గుంటూరు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు శనివారం పంపిణీ చేశారు . పెదకూరపాడు మండలానికి సంబంధించి వచ్చిన11 మందికి 10,61,985 లక్షల రూపాయలు హాస్పటల్లో ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు ,సీనియర్ పార్టీ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ, జలాలపురం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ సరిపూడి గోపి, కంభంపాడు పార్టీ గ్రామ అధ్యక్షులు ఆర్తి మల్ల వెంకట కృష్ణ, 75 తాళ్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు జంగాల వరప్రసాద్, పార్టీ బండ్ల నాయకులు ఏరువ బాల్రెడ్డి, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# చీరాలలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి ప్రారంభం డా.రాచనపల్లి కల్పనా రెడ్డి



చీరాల, (క్రైమ్ కౌంటర్): చీరాల పట్టణం పొలిమేర రోడ్డులోని పులి ప్యాలెస్‌లో నూతనంగా నిర్మించిన డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కటింగ్ చేసి ఆసుపత్రిని ప్రారంభించి, అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. అలాగే కంటి వైద్య పరీక్షలు కూడా చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మపత్ని బాలకొండమ్మ, చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ పాల్గొన్నారు. ఆసుపత్రి ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ కంటి ఆసుపత్రి ద్వారా స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కంటి సంబంధిత వ్యాధుల చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాచనపల్లి కల్పనా రెడ్డి, శ్రీకాంత్ మేక, టీడీపీ సీనియర్ నాయకుడు పులి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు, వైద్యులు, పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది:

## ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య





చీరాల, మార్చి 21(క్రైమ్ కౌంటర్): ముస్లిం మైనారిటీల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని చీరాల పట్టణంలోని నవాబుపేట ఈద్గా ప్రార్థన మందిరంలో నిర్వహించిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వ బరకాతుహ్" అంటూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మనమందరం ఒకే దేవుని సృష్టులమని, ఐక్యంగా జీవించాలని రంజాన్ పవిత్ర మాసం సూచిస్తుందని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మతసౌహార్దాన్ని పెంపొందిస్తూ, కుల, మత భేదాలను దాటికి పేదలు, రైతులు, యువత, మహిళల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనాల చెల్లింపు టీడీపీ హయాంలోనే ప్రారంభమైందని, ప్రస్తుతం పెండింగ్ బకాయిలను కూడా విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌లకు బకాయిల చెల్లింపుల కింద మొత్తం రూ.45 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ముస్లిం మైనారిటీల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దూదేకుల అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించడంతో పాటు హజ్ హౌస్‌ల నిర్మాణం, వక్ఫ్ ఆస్తుల రక్షణ, పోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్‌షిప్‌ల ద్వారా ముస్లిం విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు చెప్పారు. 2026-27 బడ్జెట్‌లో మైనారిటీ సంక్షేమ నిధిని రూ.6090 కోట్లకు పెంచినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆరోగ్యం, సుఖశాంతులతో జీవించాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు.

# సిలువ మోసిన ఎమ్మెల్యే చదలవాడ.

## క్రీస్తు ప్రేమను చాటిన ఎమ్మెల్యే.



క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట-(రూరల్) క్రైస్తవ సోదరుల పట్ల తనకున్న అంకితభావాన్ని,భక్తిని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరోసారి చాటుకున్నారు. మండలంలోని రావిపాడు గ్రామం నుండి కనపర్తి బాలయేసు పుణ్యక్షేత్రం వరకు శనివారం అత్యంత వైభవంగా జరిగిన పరిశుద్ధ సిలువ పాదయాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సామాన్య భక్తునిగాఎమ్మెల్యే హోదాను, ప్రోటోకాల్‌ను ప్రక్కన పెట్టి ఎమ్మెల్యే ఒక సామాన్య భక్తునిలా మారారు.తన భుజంపై పరిశుద్ధ సిలువను మోస్తూ గ్రామస్తులతో కలిసి పాదయాత్రలో ముందుకు సాగారు. గత 35 ఏళ్లుగా ప్రతి సంవత్సరం ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తుండటం గమనార్హం.ఆయన భక్తి శ్రద్ధలను చూసి స్థానిక భక్తులు,గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసుక్రీస్తు చూపిన,శాంతి,కరుణ, త్యాగం, ప్రేమ మార్గాలు ప్రపంచానికి దిక్సూచి అని కొనియాడారు. రాబోయే ఈస్టర్ పండుగను పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు."మత సామరస్యానికి ప్రతీకగా సాగుతున్న ఈ పాదయాత్రలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు.భక్తి మార్గం మనిషికి మానసిక ప్రశాంతతను ఇస్తుందని పేర్కొన్నారు. రావిపాడు చర్చి వద్ద నుండి ప్రారంభమైన ఈ 45 రోజుల కఠోర దీక్ష పాదయాత్రలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.చర్చి ఫాదర్లు,గ్రామపెద్దలు, కూటమి నాయకులు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా యాత్ర ప్రశాంతంగా ముగియడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# శనివారం కార్యకర్తలకు అందుబాటులో ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : **పల్నాడు జిల్లా పెదకూరపాడు** నియోజకవర్గ కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకుని సత్వరం వాటిని పరిష్కరించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

## సర్వసభ్య సమావేశానికి హాజరైన అధికారులు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** కోసూరు మండల పరిషత్ కార్యాలయం లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షులు కోటయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశానికి మండల స్థాయి అధికారులు , ఉపాధి హామీ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు తమ తమ ప్రగతి నివేదికల ను సమావేశం నందు చదివి వినిపించారు. అధికారులు ఎంపీడీవో జీ. రవికుమార్, ఇఓపిఆర్డి జి. శ్రీనివాసరావు, జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, మరియు సర్పంచులు హాజరయ్యారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ గోపిరెడ్డి.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ నరసరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ పండగ ముస్లిం సోదరుల ఐకమత్యానికి,శాంతికి సౌభ్రాత్వత్వానికి చిహ్నమని,ఈ పవిత్ర రంజాన్ పండగను ముస్లిం సోదరులందరూ సంతోషంగా జరుపుకోవాలని, ఆయురారోగ్యాలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు.

## కాకినాడలో దారుణం..

### కోతుల దాడిలో వృద్ధురాలు మృతి..




**ఇంటర్‌నెట్ డెస్క్:** కాకినాడలో దారుణం చోటుచేసుకుంది. గేదెకు నీళ్లు పెట్టేందుకు వెళ్లిన వృద్ధురాలిపై కోతుల మూక దాడి చేసింది. కోతుల మూక దాడిలో గాయపడ్డ వృద్ధురాలు ప్రాణాలు కోల్పోయింది. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ప్రత్తిపాడు మండలం పెద్దపాలెం గ్రామానికి చెందిన 68 ఏళ్ల దానబోయిన చిన్నబుల్లి అనే మహిళకు గ్రామ శివారులో 3 ఎకరాల జీడిమామిడి తోట ఉంది. ఆమె ఆ తోటలో ఇళ్లు కట్టుకుని కుమార్తె కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. చిన్నబుల్లి శనివారం గేదెకు నీళ్లు పెట్టేందుకు వెళ్లారు. అక్కడ ఉన్న దాదాపు 20 కోతులు ఒక్కసారిగా ఆమెపై దాడి చేశాయి. విచక్షణా రహితంగా కొరికాయి. కోతి మూక నుంచి తప్పించుకునే అవకాశం లేకపోవటంతో చిన్నబుల్లి తీవ్రంగా గాయపడ్డారు. ఆ గాయాల కారణంగా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన గురించి గ్రామస్థులు మాట్లాడుతూ.. ఆ ప్రాంతంలో కోతుల బెడద చాలా ఎక్కువగా ఉందని అన్నారు. గతంలో కూడా చాలా సార్లు కోతులు గ్రామస్థులపై దాడి చేశాయని తెలిపారు. కానీ, కోతుల దాడిలో ఓ మనిషి ప్రాణాలు కోల్పోవటం ఇదే మొదటిసారి అని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోటమే రెడ్ క్రాస్ లక్ష్యం





**చీరాల మార్చి 21 (క్రైమ్ కౌంటర్):** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటమే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లక్ష్యమని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పేర్కొన్నారు.చీరాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కుందేరు సమీపంలో ప్రమాదవశాత్తు నక్కల వారికి సంబంధించిన ఐదు ఇల్లు కాలిపోయిన నేపథ్యంలో కర్లపాలెం రెడ్ క్రాస్ తరఫున బొంత శామ్యూల్ త్యాగరాజ్ సహకారంతో వారికి బట్టలు, నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమము చీరాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చీరాల సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ వారిచే శనివారం నిర్వహించబడిన ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ ప్రతినిధులు మాట్లాడుతూ వీధులలో వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించె పేదల గుడారాలు కాలిపోయిన నేపథ్యంలో స్పందించి ఈ సహాయ సహకారాలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల రెడ్ క్రాస్ సొసైటీ చీరాల సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ బూదరాజు శశి కిరణ్, కర్లపాలెం రెడ్ క్రాస్ చైర్మన్ పోలీస్ రావు, ఉపాధ్యక్షురాలు సూరంపల్లి తేజస్వి, కార్యదర్శి ప్రసాదు, ఎం. సి. సభ్యులు అబ్దుల్, పూర్ణ చంద్ర రావు, తడవర్తి చంద్ర, పవన్ కుమార్, డి.బి.ఆర్.సి. ప్రతినిధి భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు

## - శివశక్తి ఆధ్వర్యంలో దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ళు పంపిణి చేసిన చీఫ్ విప్.జి వి.



**క్రైమ్ కౌంటర్ : వినుకొండ :**దివ్యాంగులకు చేయూతనిచ్చే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని ప్రభుత్వ చీఫ్ విప్.జీవి. ఆంజనేయులు అన్నారు.శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని తన కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి నియోజకవర్గంలోని 20 మంది దివ్యాంగులకు శివ శక్తి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన బ్యాటరీ ట్రై సైకిల్స్ లను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో దివ్యాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని జీవీ పేర్కొన్నారు.”దివ్యాంగ శక్తి”పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ పథకం ద్వారా సుమారు 12.76 లక్షల మంది దివ్యాంగులు మరియు వారి సహాయకులు లబ్ధి పొందుతున్నారని చెప్పారు.దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.207 కోట్ల సబ్సిడీ భారం భరిస్తోందని జీవీ తెలిపారు.అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత,రూ. 3,000గా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6,000కు పెంచినట్లు గుర్తు చేశారు.దివ్యాంగులకు భరోసా ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని జీవీ. ఆంజనేయులు స్పష్టం చేశారు.రూ.40 వేల విలువ చేసే బ్యాటరీ ట్రై సైకిళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. శివశక్తి ఫౌండేషన్ దివ్యాంగులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఫౌండేషన్ నుండి పంపిణీ చేసిన బ్యాటరీ ట్రై సైకిల్ ను జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక్కసారి పూర్తి ఛార్జ్ చేస్తే ఈ ట్రై సైకిళ్లు సుమారు 40 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలవని వివరించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, టిడిపి,జనసేన,బిజెపి నాయకులు,శివశక్తి ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు కుటుంబం



**తిరుపతి, మార్చి21:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తన మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) అధికారులు, అర్చకులు ఆలయ మహా ద్వారం వద్ద సీఎం చంద్రబాబుకు సిబ్బంది పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ ఆలయ మర్యాదలతో ఆయనను లోపలికి ఆహ్వానించారు.సీఎం చంద్రబాబుతో పాటు ఆయన భార్య భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, మనవడు దేవాన్ష్ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించారు. ప్రతి ఏటా దేవాన్ష్ పుట్టిన రోజున చంద్రబాబు కుటుంబం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని, అన్నదానానికి విరాళం ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు ముఖ్యమంత్రి కుటుంబానికి వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ పర్యటన నేపథ్యంలో తిరుమలలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## వినియోగదారుల న్యాయ ర్యాంకింగ్‌లో ఏపీ టాప్

**న్యాయం అందించడంలో 10కి 6.28 మార్కులు**

**2.20 మార్కులతో అట్టడుగున తెలంగాణ**

**పరిష్కార కమిషన్ల పనితీరు ఆధారంగా ర్యాంకులు**

**ఇండియా జస్టిస్ రిపోర్టు వెల్లడి**

**అమరావతి, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వినియోగదారుల న్యాయ ర్యాంకింగ్‌లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. దేశంలో వివాదాల పరిష్కార కమిషన్ సామర్థ్యాలను తొలిసారి పరిశీలించిన ఇండియా జస్టిస్ రిపోర్టు (ఐజేఆర్) విడుదల చేసిన ‘వినియోగదారుల న్యాయ నివేదిక-2026’ ఈ వివరాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా 19 పెద్ద, మధ్యతరహా రాష్ట్రాల జాబితాలో వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ల ద్వారా వినియోగదారులకు న్యాయం అందించడంలో 10 మార్కులకు గాను 6.28 మార్కులు సాధించి ఏపీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. తర్వాతి స్థానాల్లో వరుసగా మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం 2.20 మార్కులతో అట్టడుగున 19వ స్థానానికి పరిమితమైంది. దేశంలోని వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ల పనితీరు ఆధారంగా ర్యాంకులు ప్రకటించడం ఇదే ప్రథమం. సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ), పార్లమెంట్ నుంచి తీసుకున్న సమాచారం, వినియోగదారుల హక్కుల సంరక్షణ చట్టం-2019లోని లక్ష్యాలను అమలు చేయడంలో కమిషన్ల సమర్థత ఆధారంగా ‘వినియోగదారుల న్యాయ నివేదిక’ను రూపొందించారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ నేతృత్వం వహించారు. బడ్జెట్, మౌలిక వసతులు, మానవ వనరులు, పని భారం, లింగ వైవిధ్యం తదితర అంశాలను కొలమానంగా తీసుకుని ఈ ర్యాంకులు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్లకు అధ్యక్షుల కొరత కేవలం 6 శాతం కాగా.. సభ్యుల కొరత 3 శాతం మాత్రమే. 2025 నాటికి రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌కు అధ్యక్షుడు లేరు. సభ్యులలో 25 శాతం కొరత ఉంది. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కేవలం 17 జిల్లాల్లో మాత్రమే వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్లు ఉన్నాయి. అయినప్పటికీ 2020 నుంచి 2024 మధ్య కాలంలో రాష్ట్రంలోని వినియోగదారుల కేసుల్లో దాదాపు 93 శాతం కేసులు పరిష్కారమయ్యాయి. మూడేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో రాష్ట్రం వాటా అతి తక్కువగా కేవలం 5 శాతం మాత్రమే ఉన్నట్లు ఐజేఆర్ నివేదిక వెల్లడించింది. ప్రతి మూడు కేసుల్లో ఒకటి బీమా రంగానికి సంబంధించిన ఫిర్యాదు కాగా.. తర్వాతి స్థానాల్లో గృహ నిర్మాణం (12 శాతం), బ్యాంకింగ్ కార్యకలాపాల (11 శాతం)కు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. మొత్తం ఫిర్యాదుల్లో కేవలం 25 శాతం కేసులను మాత్రమే 3 నెలల నిర్దేశిత కాలపరిమితి లోపు పరిష్కరించినట్లు వెల్లడించింది. అయితే దేశంలోని అనేక రాష్ట్ర కమిషన్లలో సగానికంటే ఎక్కువ అధ్యక్షులు, సభ్యుల పదవులు ఖాళీగా ఉండటం, అధిక శాతం జిల్లాల్లోనూ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార కమిషన్లు ఏర్పాటు కాకపోవడం ఆందోళన కలిగించే అంశమని ఐజేఆర్ నివేదిక ఆక్షేపించింది. ఈ నివేదిక ప్రకారం.. 2020 నుంచి 2024 మధ్య పెండింగ్ కేసులు 87,545 నుంచి 5.15 లక్షలకు పెరిగాయి. మొత్తం పెండింగ్ కేసుల సంఖ్య 21 శాతం పెరిగింది. వినియోగదారుల భద్రత చట్టం ప్రకారం 3-5 నెలల కాలపరిమితిలోగా వీలైనంత త్వరగా కేసులు పరిష్కరించాల్సి ఉంది. కాగా దేశవ్యాప్తంగా మూడోవంతుకు పైగా కేసులు మూడేళ్లకు పైగా అపరిష్కృతంగా ఉన్నాయి. కేరళ, జమ్ము కశ్మీర్, జార్ఖండ్‌లలో అయితే పెండింగ్ కేసులు భారీగా ఉన్నాయి. ప్రతి మూడు కేసుల్లో రెండింటికి పైగా (70 నుంచి 80 శాతం) మూడేళ్లకుపైగా అపరిష్కృతంగా ఉన్నాయి.

క్రైం కౌంటర్ ప్రకాశం



# ఆత్మీయ పలకరింపుతో అన్న వితరణ కార్యక్రమం

## ఆపన్నులకు భోజన వసతి కల్పించడం ఆనందదాయకం... డాక్టర్ పి మల్లికార్జున రెడ్డి





**పామూరు, మార్చి 21,క్రైం కౌంటర్** ఆపన్నలకు భోజన వసతి కల్పించడం ఆనందదాయకమని పామూరు పట్టణంలోని మల్లికార్జున రెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ పి మల్లికార్జున రెడ్డి అన్నారు.

శనివారం పామూరు పోలీస్ స్టేషన్ దగ్గర పామూరు రమణమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో యువసముద్రం సహకారం తో ప్రతి శనివారం ప్రతి మధ్యాహ్నం పేదలకు భోజన సదుపాయంకల్పిస్తున్నాము పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్ట్ సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ, ప్రేమ-పరమార్ధంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్స్ డైరెక్టర్ పి మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ, "పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మానవసేవే మాధవసేవ అన్న భావనతో మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం" ఈ ట్రస్ట్ ని 15 ను సంవత్సరాలనుండి కొనసాగిస్తున్నాము అలాగే మేము ఉన్నంతకాలం నరసింహస్వామి కృప తో .ప్రతి పేద వానికి ఆహారం అందిం చాలని కోరిచున్నాను ఈ సేవల తో ఆనందం వ్యక్తం చేస్తున్న స్థానికులు. స్థానికులు ట్రస్ట్ చర్యను ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని నిలబెడతాయని తెలిపారు.సభ్యులు ఈ సందర్భంగా భవిష్యత్తులోనూ పేదలకు భోజన వసతి, వైద్య సహాయం, విద్యారంగంలోనూ సాయము అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు



# రంజాన్ ప్రార్థనల సందర్భంగా డ్రై ఫ్రూట్స్, జ్యూస్ లు పంపిణీ చేసిన పోలీసులు ...









**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా...** రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సిఐ మల్లికార్జున, ఎస్సై శివకృష్ణారెడ్డి.

మార్కాపురం జిల్లా కంభంలో రంజాన్ ప్రార్థనల సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు డ్రై ఫ్రూట్స్ జ్యూస్ లు పంపిణీ చేశారు. రంజాన్ పండుగ ప్రార్థనల సందర్భంగా ఈద్గా వద్ద, మసీదుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ, మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఎస్సై, శివ కృష్ణారెడ్డి తమ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక ఈద్గా మైదానంలో ప్రార్థనల అనంతరం పోలీసు శాఖ వారు ముస్లిం సోదరులకు డ్రై ఫ్రూట్స్, జ్యూస్ లను పంపిణీ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు....

# ప్రధాన అర్చకులకు దారపనేని వస్త్రధారణ వితరణ



**పామూరు, మార్చి 21, క్రైం కౌంటర్** నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ని ప్రధాన అర్చకులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పట్టు బట్టలను బహుకరించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ దేవస్థానానికి వచ్చిన భక్తులకు భగవంతునికి అభిషేకం, పూజలు, గోత్రనామాలతో , వేదమంత్రాలతో భక్తులను దైవ సంకల్పం ద్వారా పాప విమోచనం గావించి పుణ్యఫలాలను భక్తులకు అందిస్తున్న వేద పండితులు, ప్రధాన అర్చకులను ఆదుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని పేర్కొన్నారు. దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ దారపనేని చంద్రశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మోరు బోయిన గిడ్డయ్య యాదవ్, మిరియం సుబ్బరాయుడు, పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుత్తి రమణయ్య, గద్దె శేషు తదితరులు పాల్గొన్నారు

# తిరుమలలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన సీఎం చంద్రబాబు

**మార్చి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుమల పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో భక్తుల భద్రత, క్యూలైన్ల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. డిజిటల్ నిఘా ద్వారా అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించిన వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను ప్రారంభించారు. భక్తులకు అందించే ఆహారం, నీటి నాణ్యతను శాస్త్రీయంగా పరీక్షించే ఈ కేంద్రంలో ఖీూూ× ప్రమాణాలతో తనిఖీలు నిర్వహించనున్నారు.



# వ్యవసాయ అసిస్టెంట్ల బదిలీలకు గ్రీన్‌సిగ్నల్



**అమరావతి, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కృష్ణా, కర్నూలు జిల్లాల్లోని గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ల బదిలీలకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈమేరకు కృష్ణా జిల్లాలో 103 మందికి, కర్నూలు జిల్లాలో 106 మందికి తాజాగా కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. అంతకుముందు చేపట్టిన బదిలీల్లో మార్గదర్శకాలు పాటించలేదని, తమ ఆప్షన్లు పరిగణనలోకి తీసుకోలేదని పలువురు అగ్రికల్చరల్ అసిస్టెంట్లు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో న్యాయస్థానం తాజా కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించింది. మొదట సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అప్పీలు దాఖలు కావడంతో డివిజన్ బెంచ్ కేసును విచారించి కీలక ఆదేశాలు జారీ చేసింది. సంబంధిత ఉద్యోగులకు తాజాగా బదిలీలు నిర్వహించాలని, ముందుగా ఇచ్చిన ఆప్షన్ల ఆధారంగా బదిలీలు చేయాలని, ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని, కోరుకున్న స్థానం ఇవ్వలేకపోతే కారణాలు తెలియజేయాలని, కొత్త బదిలీలు పూర్తయ్యే వరకు ఉద్యోగులు ప్రసుతం ఉన్నచోటనే కొనసాగాలని, మొత్తం ప్రక్రియను మార్చి నెలాఖరు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో గతేడాది జూన్ నుంచి బదిలీలపై నిషేధం అమల్లో ఉన్నప్పటికీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక కేసులో ప్రభుత్వం మినహాయింపులు ఇచ్చింది. స్వర్ణగ్రామం, స్వర్ణ వార్డు విభాగం డైరెక్టర్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేయనున్నారు. అనంతరం కృష్ణా, కర్నూలు జిల్లాల కలెక్టర్లు బదిలీల ప్రక్రియను అమలు చేస్తారు.

# ఎంవోయూలో ఉన్నవి ఆమెకు చెందాల్సిందే..

**నలుగురు మనుమలకు సమానంగా చెందాలి**

**ఇదే వైఎస్ ఉద్దేశం, ఆదేశం**

**మేనల్లుడు, మేనకోడలికి జగన్ అన్యాయం**


**నిజం నా దేవుడికీ, నా కుమారుడికీ తెలుసు**

**బాండ్ పేపర్‌పై విజయలక్ష్మి స్పష్టీకరణ**

**షర్మిలపై వైసీపీ నేతల దాడికి చెక్**

**అసత్య ప్రచారం ఆపాలని హితవు**

**తల్లీ చెల్లి మధ్య జగన్ ఉక్కిరి బిక్కిరి**





**మార్చి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** 'వైఎస్' కుటుంబంలో ఆస్తుల గొడవ మళ్లీ రచ్చకెక్కింది. కుమార్తె షర్మిలపై వైసీపీ నేతలు వంతులవారీగా విమర్శల దాడి చేస్తుండటంతో... మరోమారు తల్లి విజయలక్ష్మి రంగంలోకి దిగారు. 'క్లారిఫికేషన్' రూపంలో కుమారుడు వైఎస్ జగన్‌కు షాక్ ఇచ్చారు. 'ఆస్తుల పంపకం జరగలేదు. వైఎస్ మరణించేనాటికి ఉన్న ఆస్తులన్నీ ఉమ్మడివే' అని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. 'మీకేం తెలియదు. మీరు మాట్లాడొద్దు' అన్నట్లుగా వైసీపీ నేతలకూ పరోక్ష హెచ్చరికలు పంపారు. 20 రూపాయల బాండ్ పేపర్‌పై, నోటరీ చేయించి మరీ 'స్పష్టత' ఇచ్చారు. ఉమ్మడి ఆస్తుల పంపకం జరగలేదని... షర్మిలకు జగన్ అన్యాయం చేస్తున్నారని విజయలక్ష్మి తేల్చిచెప్పారు.

షర్మిలపై వ్యూహాత్మక దాడి...

తండ్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో న్యాయం కోసం పోరాడుతున్న సునీతా రెడ్డికి షర్మిల అండగా నిలిచిన సంగతి తెలిసిందే. 'ఇలాంటి అన్న ఉంటే ప్రత్యేకంగా మరో శత్రువు అక్కర్లేదు. అన్న అనే పదానికే కళంకం' అంటూ జగన్‌పై విరుచుకుపడిన సంగతి తెలిసిందే. గురువారం ఈ అంశంపై విశాఖలో షర్మిల సుదీర్ఘంగా మాట్లాడారు. సూటి ప్రశ్నలు సంధించారు. 'మనస్సాక్షితో సమాధానం చెప్పాలి' అంటూ సోదరుడికి సవాలు విసిరారు. దీంతో జగన్ మరోసారి ఆత్మరక్షణలో పడ్డారు. ఇక వ్యూహాత్మకంగా వైసీపీ నేతలు రంగంలోకి దిగారు. వైఎస్ కుటుంబంలో జరుగుతున్న అంతర్గత పోరులోకి చంద్రబాబును లాగారు. 'చంద్రబాబు చేతిలో కీలుబొమ్మ' అంటూ షర్మిలను నిందించడమే కాకుండా... '30 ఏళ్ల కిందట పెళ్లి చేసుకున్న మీకు ఇప్పుడు వాటాలు ఇవ్వడమేంటి!? ఇవ్వాల్సిన అవసరం లేకున్నా... జగన్ తన స్వార్జితం నుంచి కోట్లు పంచి ఇచ్చారు' అంటూ షర్మిలపై మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రెండు రోజులుగా షర్మిలను వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారు. కడప జిల్లాకు చెందిన ముఖ్యనేతలూ సునీత, షర్మిలను లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేస్తున్నారు. ఇక... వైసీపీ సోషల్ మీడియా సంగతి సరేసరి!

విజయలక్ష్మి లేఖతో కౌంటర్...

షర్మిలకు జగన్ ఇప్పటికే అవసరానికి మించి 'వాటాలు' ఇచ్చేశారంటూ వైసీపీ నేతలు వరుసగా చేస్తున్న దాడికి నేరుగా విజయలక్ష్మి కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం దీనిపై 'క్లారిఫికేషన్' పేరుతో ఒక బహిరంగ ప్రకటన విడుదల చేశారు. చెల్లెలు, మేనల్లుడు, మేనకోడలికి జగన్ అన్యాయం చేశారని అందులో పేర్కొన్నారు. అసత్య ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. ఇప్పుడు వైసీపీ నేతలు ఏం చేస్తారు? షర్మిలను దూషించినట్లే విజయలక్ష్మిపైనా విరుచుకుపడతారా?

ఆస్తుల పంపకం జరగలేదు. ఇప్పుడు చదువుతున్న షర్మిల ఆస్తులలాంటివే జగన్‌కు కూడా వైఎస్సార్ ఇచ్చారు. అది ఆస్తి పంపకం కాదు. నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుకుకి కూడా తెలుసు. గోబెల్స్ ప్రచారం చేయడానికి మీరు ఎవరు? మీరు ఎంత కాదన్నా దేవుడి న్యాయమే న్యాయం. అసత్యాల ప్రచారం మానుకోవాలని వైఎస్సార్ భార్యగా చేతులు జోడించి అడుగుతున్నాను. మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించవద్దని వేడుకుంటున్నా! దేవుని సాక్షిగా నేను రాసినవన్నీ వాస్తవాలు మాత్రమే!

నా దేవుని సాక్షిగా...

2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే (కంబైన్డ్ ఫ్యామిలీ అసెట్స్). ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదు. అన్ని ఆస్తులను నలుగురు మనుమలకు సమానంగా పంచాలని వైఎస్సార్ ఉద్దేశం. అది ఆయన ఆదేశం కూడా. దగ్గర వాళ్లందరికీ తెలిసిన వాస్తవమిది.

ఎంవోయూలో షర్మిలకు రాసిన ప్రతి ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సిందే. అందుకే జగన్ ఎంవోయూ రాశాడు. (నిజానికి తక్కువే రాశాడు. సరస్వతి సిమెంట్‌తో సహా ఎంవోయూలోని ఎలహంక ల్యాండ్ కూడా షర్మిలదే. ఇచ్చాను... అని చెబుతున్న డబ్బు షర్మిల వాటాకు ఇచ్చిన డివిడెండ్ మాత్రమే.) ఆస్తుల విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశాడు. ఎప్పటికైనా న్యాయం చేస్తాడని తన తల్లిగా ఆశిస్తున్నాను.

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం.. డెయిరీ, పశుసంవర్ధక ఫారాలకు భారీ ఊరట



**అమరావతి, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశుసంవర్ధక రంగానికి ఏపీ సర్కార్ (ఝా +శీజ్) భారీ ఊరట కల్పించింది. పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపు నిచ్చింది. భవన అనుమతుల రుసుములో సర్కార్ సడలింపులు చేసింది. ఈ సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈరోజు(శనివారం) మాట్లాడారు. రాష్ట్రంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశుపోషకులు, చిన్నరైతులకు పెద్దఎత్తున ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీలోని పట్టణ స్థానిక సంస్థలు, పట్టణ అభివృద్ధి సంస్థలు పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్, డెవలప్‌మెంట్ చార్జీలు మినహాయింపు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. దీంతో మరింత మందికి స్వయం ఉపాధి, సంవృద్ధి లభిస్తుందని వెల్లడించారు. గత జూన్‌లో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## గోదారిలో ఐదుగురు విద్యార్థులు గల్లంతు.. ముగ్గురి మృతదేహాలు లభ్యం

**ఏపీ-తెలంగాణ సరిహద్దుల్లో విషాదం**
**భద్రాచలం విహారానికి ఏడుగురు**
**వారిలో ఐదుగురు అమరావతి ఎస్ఆర్ఎం విద్యార్థులు**
**కొల్లిగూడెంలో గోదావరిలో స్నానాలు**
**ఫొటోలు దిగడానికి లోతుగా నీళ్లు లేవని.. 2.5 కి.మీ. నడిచి మరో గోదావరి తీరానికి..**
**అక్కడ నదిలోని రాళ్లగుట్టల వద్దకు వెళ్లే యత్నంలో మునిగిపోయిన ఆరుగురు విద్యార్థులు**
**ఈత రావడంతో ఒకరు ఒడ్డుకు**
**నదిలోకి దిగకుండా తీరాన్నే మరొకరు..**
**ఘటన గురించి ఆరా తీసిన సీఎం**
**గాలింపు చర్యలు పెంచాలని ఆదేశం**



**కుక్కునూరు, భద్రాచలం, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సరదాగా ఫొటోలు దిగడానికి ప్రయత్నించి గోదావరిలో మునిగి ఐదుగురు విద్యార్థులు గల్లంతయ్యారు. విహారానికి వచ్చిన వీరు తమ కుటుంబాలను అంతులేని విషాదంలో ముం చేశారు. ఏపీ- తెలంగాణ సరిహద్దుల్లోని ఏలూరు జిల్లా కుక్కునూరు మం డలం వేలేరు ప్రాంతంలో శుక్రవారం ఈ ఘోరం జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి దాటే సమయానికి మూడు మృతదేహాలను గజఈతగాళ్లు వెలికితీశారు. మరో ఇద్దరి ఆచూకీ కోసం నదిలో పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపడుతున్నారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన ఏడుగురు విద్యార్థుల్లో ఇప్పుడు మిగిలిన ఇద్దరే ఆ ఘటనకు సాక్ష్యంగా నిలిచారు. ప్రమాదం నుంచి బయటపడిన చుండూరు దీపక్ అనే విద్యార్థి పోలీసులకు తెలిపిన వివరాలివి.. అమరావతిలోని ఎస్ఆర్ఎం కాలేజీలో దీపక్, గద్దం హర్షవర్దన్, గోకా తేజజ్ఞసాయి, పాశం సతీశ్‌కుమార్, చారుగండ్ల శ్రీకర్‌గుప్తా చదువుతున్నారు. స్నేహితుడికి చెందిన కారులో దీపక్, హర్ష, తేజ్, సతీశ్ బయలుదేరగా, దారిమధ్యలో విజయవాడలో దగ్గుబాటి నవదీప్ (ఉయ్యూరు కేఎల్‌యూ), భద్రాచలంలో శ్రీకర్, పొడిచేటి అభిరామ్ (ఇంటర్మీడియెట్) జత కలిశారు. శ్రీకర్, అభిరామ్‌లది తెలంగాణ.
అందరు కలిసి భద్రాచలం రామాలయంలో దర్శనం చేసుకున్నారు. అనంతరం పర్ణశాల వెళ్లి తిరిగి వచ్చి సినిమా చూశారు. అక్కడికి సమీపంలోని గోదావరి తీర ప్రాంతాన్ని చూడటానికి కొల్లిగూడెం ఇసుక ప్రాంతానికి వచ్చారు. అక్కడే ఉన్న గోదావరి తీరంలో స్నానం చేశారు. అనంతరం సరదాగా ఫొటోలు దిగాలని భావించారు. కానీ అక్కడ గోదావరిలో లోతుగా నీళ్లు లేకపోవడంతో ఇసుకలో సుమారు రెండున్నర కిలోమీటర్లు నడిచి అవతలివైపు రాళ్లగుట్టలతో ఉన్న గోదావరి వద్దకు వెళ్లారు. అక్కడ కృష్ణాజిల్లా కలిదిండి గ్రామానికి చెందిన చండూరి దీపక్ మినహా మిగిలిన ఆరుగురు ఒకరి చేతులు ఒకరు పట్టుకొని నదిలో మధ్యలో ఉన్న రాళ్లగుట్టలపైకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ గోదావరి లోతును అంచనా వేయలేక నీళ్లలోకి జారారు. వీరిలో తేజ నది లోతులోకి వెళ్లాడు. మునిగిపోకుండా కాపాడటానికి హర్ష, సతీశ్, నవదీప్, శ్రీకర్, అభిరామ్‌లు ఒకరి చేయి ఒకరు పట్టుకుని తేజను లాగే ప్రయత్నం చేశారు. ప్రవాహం వేగానికి అందరూ నీటిలో మునిగిపోయారు. ఈ క్రమంలో హర్షకు ఈత రావడంతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఒడ్డునే ఉన్న దీపక్ కూడా ఈ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. విషయం వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. భద్రాచలం ఎటపాక, కుక్కునూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెస్క్యూ టీమ్ గాలింపు చర్యలు చేపట్టగా, ముగ్గురు మృతదేహాలు లభ్యమయ్యాయి. వారిని శ్రీకర్, అభిరామ్, నవదీప్‌గా గుర్తించారు. వీరిలో శ్రీకర్ (20)), అభిరామ్ (17)లది తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం. నవదీప్ (19)ది కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం కనుమూరు. గల్లంతయిన వారిలో తేజ్‌ది (19) కృష్ణాజిల్లా ఉయ్యూరు. సతీశ్ స్వస్తలం మదనపల్లి.

**‘పరిధి’పై తర్జనభర్జన**

గోదావరిలో మునిగి విద్యార్థులు గల్లంతైన ప్రమాద స్థలి పరిధి విషయంలో రెండు మండలాల పోలీసులు, రెవెన్యూ అధికారులు తర్జనభర్జన పడ్డారు. విద్యార్థులు ముందుగా పోలవరం జిల్లా ఎటపాక మండలం కొల్లిగూడెం ఇసుక ర్యాంప్ వద్దకు వచ్చారు. అక్కడ వాహనాలు ఉంచి గోదావరి వద్దకు వచ్చి స్నానానికి దిగి గల్లంతయ్యారు. ఈ సమాచారం ముందుగా ఎటపాక మండలం పోలీసులకు చేరింది. అయితే ఘటన జరిగిన ప్రదేశం ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం వేలేరు గోదావరి రేవుకు సమీపంలో ఉంది. దీంతో ఎటపాక పోలీసులు అది కుక్కునూరు పోలీసుల పరిధిలోకి వస్తుందని భావించారు. కాగా కొల్లిగూడెం ఇసుక ర్యాంప్ ఎటపాక ప్రాంతంలో ఉంది. విద్యార్థులు అటువైపు ఉన్న గోదావరిలో స్నానానికి దిగి గల్లంతయ్యారు. దీంతో జరిగిన ఘటన ఎటపాక మండల పరిధిలోకి వస్తుందని కుక్కునూరు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది భావించారు. ‘మీ పరిధి.. అంటే మీ పరిధి..’ అంటూ రెండు వైపులా పోలీసు, రెవెన్యూ వర్గాల్లో చర్చ జరిగింది. చివరికి ఉన్నతాధికారుల జోక్యంతో కుక్కునూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**వైదిక ఉద్యోగిగా చేరక ముందే..**

భద్రాచలానికి చెందిన పొడిచేటి అభిరామ్ రామాలయంలో వైదిక సేవల్లో పాల్గొంటున్నాడు. ఏప్రిల్‌లో అధికారికంగా వైదిక ఉద్యోగిగా విధుల్లోకి అభిరామ్‌ను తీసుకోవాల్సి ఉందని దేవస్థానం వర్గాల ద్వారా తెలుస్తోంది. అభిరామ్ తాత భద్రాద్రి దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకుడు పొడిచేటి రామచంద్రాచార్యులు. కాగా తండ్రి వంశీ ఐటీసీలో మేనేజరుగా పని చేస్తున్నారు. కాగా, చారుగుళ్ల శ్రీకర్ తండ్రి వ్యాపార రంగంలో ఉన్నారు.

**చంద్రబాబు ఆరా**

విద్యార్థుల గల్లంతు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. ఆ చూకీ లభించని ఇద్దరు విద్యార్థుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అసరాగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## గ్యాస్ సరఫరా సమస్యలు.. ప్రభుత్వాన్ని ఆశ్రయించిన హోటల్ రంగం





**మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో వాణిజ్య రంగానికి కీలకమైన గ్యాస్ సరఫరా సమస్య మరోసారి చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా హోటల్ రంగం ఈ కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని, అనేక ప్రాంతాల్లో సమయానికి గ్యాస్ అందక హోటళ్ల కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని వారు పేర్కొన్నారు. రోజువారీ ఆదాయంపై ఆధారపడే చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు ఈ పరిస్థితితో తీవ్ర నష్టాలు చవిచూస్తున్నాయని తెలిపారు. గ్యాస్ కొరత కారణంగా వంటలలో ఆలస్యం, కస్టమర్లకు సేవలలో అంతరాయం వంటి సమస్యలు పెరుగుతున్నాయని వివరించారు. ప్రత్యేకంగా పండుగల కాలం, రంజాన్ వంటి సందర్భాల్లో గ్యాస్ డిమాండ్ మరింత పెరుగుతుందని, అందువల్ల సరఫరా నిరంతరంగా ఉండటం అత్యంత అవసరమని అసోసియేషన్ సూచించింది. సరఫరాలో లోపాలు కొనసాగితే వినియోగదారులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని, ధరలు పెరిగే పరిస్థితి తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్ వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి పరిస్థితిని సమీక్షిస్తామని హామీ ఇచ్చారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే అదనపు కేటాయింపులు చేసి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని తగిన చర్యలు చేపడితే హోటల్ రంగానికి ఉపశమనం లభించనుంది. వ్యాపార కార్యకలాపాలు నిరంతరంగా కొనసాగాలంటే గ్యాస్ సరఫరా కీలకమని, ఈ సమస్యకు త్వరితగతిన పరిష్కారం కావాలని వ్యాపార వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## లోకేశ్‌ను విమర్శిస్తే సహించం




**అనంతపురం: మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పై టీడీపీ అర్బన్ నాయకులు మండిపడ్డారు. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. తాటిపర్తి దిష్టిబొమ్మను శుక్రవారం రాత్రి క్లాక్ టవర్ వద్ద దహనం చేశారు. వైసీపీ(జూ) ఐదేళ్ల పాలనలో జగన్ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, నిరుద్యోగులను మోసం చేశారని టీడీపీ నగర అధ్యక్షులు సుధాకర్ యాదవ్ మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ నిరుద్యోగులకు ఇచ్చిన మాట మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని అన్నారు. తాజాగా 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని అన్నారు. ప్రభుత్వం, సీఎం చంద్రబాబు, నారా లోకేశ్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే ప్రజలు 11 సీట్లు ఇచ్చారని, ఇలాగే మాట్లాడితే అవి కూడా లాగేస్తారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఫిరోజ్ అహ్మద్, సాకే లక్ష్మీనరసింహ, రాజారావు, బొమ్మినేని శివ, సరిపూటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఉన్నత విద్య'లోకి సాంకేతిక విద్యా శాఖ



**అమరావతి, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో సాంకేతిక విద్యాశాఖ సబ్జెక్టులు, ఆస్తులు, సిబ్బందిని ఉన్నత విద్యాశాఖకు బదలాయించేందుకు అనుమతిస్తూ సాధారణ పరిపాలనశాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. కళాశాల విద్యా కమిషనరేట్‌ను ఉన్నత విద్య కమిషనరేట్‌గా మారుస్తూ ఉన్నత విద్యాశాఖ ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది. అలాగే నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు కొత్త కమిషనరేట్ ఏర్పాటు చేసింది. సాంకేతిక విద్యాశాఖను రద్దుచేసింది. ఇప్పటివరకూ సాంకేతిక విద్యాశాఖ నైపుణ్యాభివృద్ధి పరిధిలో ఉండగా.. దానిని ఉన్నత విద్యలోకి మార్చింది. అందుకు అనుగుణంగా ఇప్పుడు ఆ శాఖ సబ్జెక్టులు, ఆస్తులు, సిబ్బందిని మార్చేందుకు అనుమతిస్తున్నట్లు తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు మరి కొన్ని నిబంధనలను సవరించింది. సాంకేతిక విద్యాశాఖ సర్వీస్ రూల్స్‌ను కళాశాల విద్యాశాఖ సర్వీస్ రూల్స్‌లో చేర్చింది. సాంకేతిక విద్యాశాఖలోని స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను అటానమస్ ఆర్గనైజేషన్స్‌లో చేర్చింది. యూనివర్సిటీ విద్యలో బీఈడీ, ఎంఈడీ, బీపీఈడీ, ఎంపీఈడీ తర్వాత పాలిటెక్నిక్స్‌ను చేర్చింది.

## శ్మశానాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి




**అమరావతి, మార్చి 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలోని పట్టణ స్థాని క సంస్థల పరిధిలో ఉన్న శ్మశానాలు, సమాధి స్థలాల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర చర్యలు ప్రారంభించింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. ప్రా థమిక సదుపాయాల లోపంపై కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా 1803 శ్మశానాలు, సమాధి స్థలాలను స్థానిక కమిటీల ద్వారా నిర్వహిస్తున్నారు. అంత్యక్రియలు గౌరవప్రదంగా జరిగేలా చూడటం ప్రాథమిక బాధ్యతగా భావిస్తూ, సమయపాలనతో కూడిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఏవిధమైన నిర్లక్ష్యం జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. శ్మశానాలు, సమాధి స్థలాల్లో 15 రోజుల్లోగా మరుగుదొడ్లు, 24 గంటల నిరంతర తాగునీటి సరఫరా, తగిన లైటింగ్ వసతులు కల్పించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు స్వయంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా నివేదికలు సమర్పించాలన్నారు. స్థానిక నిర్వహణ కమిటీలను బలోపేతం చేసి ప్రజాప్రతినిధులు, స్థానిక సభ్యులతో కలిసి పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. హైకోర్టు ఆదేశాల అమలు కోసం రాష్ట్రస్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో సీఎస్ అధ్యక్షుడిగా, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సభ్యకార్యదర్శిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, సీసీఎల్ఏ ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారు. శ్మశానాలు, సమాధి స్థలాల నిర్వహణ రాజ్యాంగంలోని షెడ్యూల్ 12 ప్రకారం పట్టణ సంస్థల చ ట్టబద్ధ బాధ్యత అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

క్రైం కౌంటర్
విజయవాడ

# స్టీల్‌ప్లాంటు భూముల్లో 'అదానీ ప్లాంట్'



**గంగవరం పోర్టు విస్తరణకు వ్యూహాత్మకంగా పావులు.. 1,167 ఎకరాల భూముల కోసం సీన్‌లోకి ఎన్ఎండీసీ**
**పెల్లెట్ ప్లాంట్ పెట్టడానికి లీజుకు భూములు.. రెండేళ్లు గడిచినా ఆ ప్లాంట్ ఊసెత్తని ఎన్ఎండీసీ**
**ఆ భూముల్లో ఇప్పుడు అదానీ ఐరన్ ఓర్ బ్లెండింగ్ ప్లాంట్.. ఎన్ఎండీసీ, బ్రెజిల్ కంపెనీతో ఎంఓయూ**
**దొడ్డిదారిన భూములు తీసుకున్నారని స్టీల్ ప్లాంట్ ఉద్యోగ వర్గాల విమర్శలు**

**(విశాఖపట్నం- మార్చి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** విశాఖపట్నంలో అదానీ సంస్థ వివిధ వ్యాపారాల పేరుతో వందలాది ఎకరాలను చేజిక్కించుకుంటోంది. వైసీపీ హయాంలో గంగవరం పోర్టును దక్కించుకున్న ఆ సంస్థ.. ఆ పోర్టును విశాఖ మేజర్ పోర్టు కంటే పెద్దదిగా మార్చడానికి కొత్త ఎత్తువేసింది. దీనిలో భాగంగా గంగవరం పోర్టును ఆనుకుని ఉన్న స్టీల్‌ప్లాంట్ భూములపై కన్నేసింది. స్టీల్‌ప్లాంటును ఆనుకొని ఉన్న 400 ఎకరాల్లో సిమెంట్ ఫ్యాక్టరీ పెడతామంటూ గతంలో ప్రకటించింది. ఆ కాలుష్యాన్ని భరించలేమంటూ స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో వెనక్కితగ్గింది. ఇప్పుడు స్టీల్‌ప్లాంటుకు చెందిన 1,167 ఎకరాలను తన ఎగుమతి వ్యాపారానికి ఉపయోగించుకోవడానికి పావులు కదిపింది. వ్యాపార విస్తరణకు స్టీల్ ప్లాంటు భూములను నేరుగా అడిగితే అంగీకరించరని 'నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' (ఎన్ఎండీసీ)ను తెర మీదకు తెచ్చింది. విశాఖ ఉక్కు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సమయం (2023)లో నిధులు ఇస్తామని, తాము ఏర్పాటు చేసే ప్లాంటుకు భూములు ఇవ్వాలని ఎన్ఎండీసీ కోరింది. కేంద్ర ప్రభుత్వం అదానీకి ఎలాగూ సానుకూలమే కాబట్టి ఆ ప్రతిపాదనకు స్టీల్‌ప్లాంటును ఒప్పించారు. గంగవరం పోర్టుకు, స్టీల్ ప్లాంటుకు మధ్యనున్న 1,167 ఎకరాలను 'పెల్లెట్ ప్లాంటు' ఏర్పాటు నిమిత్తం ఎన్ఎండీసీకి 33 ఏళ్లకు లీజుకు ఇచ్చారు. ఇందుకు ప్రతిఫలంగా స్టీల్ ప్లాంటుకు ఎన్ఎండీసీ రూ. 1,592 కోట్ల ఆర్థిక సాయం చేసింది. ఏడాదికి సుమారు రూ.70 కోట్లు లీజుగా ఇవ్వడానికి ఒప్పుకొంది. ఈ ఎంఓయూ 2023 చివరిలో జరిగింది. ఇప్పటివరకూ ఎన్ఎండీసీ పెల్లెట్ ప్లాంటు ఏర్పాటు చేయలేదు.

ఎన్ఎండీసీకి లీజు.. అదానీ ప్లాంటు..

ఎన్ఎండీసీకి స్టీల్ ప్లాంటు ఇచ్చిన భూమిని తాము ఉపయోగించుకొని, అందులో ఐరన్‌ఓర్ బ్లెండింగ్ ప్లాంటు పెడతామని అదానీ గంగవరం పోర్టు తాజాగా ప్రకటించింది. ఎన్ఎండీసీ గనుల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా ఐరన్‌ఓర్ తీసుకువచ్చి, ఇక్కడి నుంచి విదేశాలకు భారీ నౌకల ద్వారా ఎగుమతి చేస్తామని పేర్కొంది. ఇందుకోసం బ్రెజిల్‌కు చెందిన వేల్ ఎస్.ఎ. కంపెనీతో ఒప్పందం చేసుకున్నామని వెల్లడించింది. ఎన్ఎండీసీ, వేల్ ఎస్.ఎ.తో కలిసి విశాఖను అతి పెద్ద ఎగుమతి కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. గంగవరం పోర్టు ప్రస్తుతం ఏడాదికి 60 మిలియన్ టన్నుల కార్గో రవాణా చేస్తోందని, ఈ ఒప్పందం అమలైతే 75 మిలియన్ టన్నులకు పెరుగుతుందని పేర్కొంది. అయితే అసలు లక్ష్యం వేరుగా ఉందని విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ వర్గాలు ఆరోపిస ?తున్నాయి. గంగవరం పోర్టును 2030 నాటికి 200 మిలియన్ టన్నుల సామర్థ్యానికి విస్తరించాలని అదానీ యాజమాన్యం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి భూములు కావాలి. అవి విశాఖపట్నం స్టీల్ ప్లాంటు వద్దనే ఉన్నాయి. నేరుగా అడిగితే ఇవ్వరని, ఇలా దొడ్డిదారిన కొట్టేసిందని ఆ వర్గాలు విమర్శిస్తున్నాయి.


పొంచిఉన్న కాలుష్య ముప్పు

విశాఖపట్నం మేజరు పోర్టు ఏడాదికి 80 మిలియన్ టన్నులకు పైగా సరకు రవాణా చేస్తోంది. ఇందులో బొగ్గు, ఐరన్‌ఓర్ అధికం. వీటి నుంచి వచ్చే ధూళితో కాలుష్యంలో విశాఖపట్నం ఇటీవల ఢిల్లీని మించిపోయింది. ఆ కాలుష్యాన్ని ఎలా తగ్గించాలా?.. అని రాష్ట్ర ప్రభుత్వం కింద మీద పడుతోంది. ఇప్పుడు గంగవరం పోర్టుకు ఐరన్‌ఓర్ డస్ట్ తెప్పించి, దానిని ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేస్తే ఆ కాలుష్యం ఎన్నో రెట్లు పెరిగిపోతుంది. సమీపంలోని గాజువాక ప్రజలంతా ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి పరిశ్రమలు పెట్టేటప్పుడు ప్రజాభిప్రాయ సేకరణ చేస్తారు. అలాంటి అడ్డంకులు లేకుండా జాయింట్ వెంచర్ అని, స్టీల్ ప్లాంటు కోసమేనని అదానీ సంస్థ చెబుతోంది.

పెల్లెట్ ప్లాంటు అంటే...?

గనుల్లో ముడి ఇనుమును తరలించగా కింద పొడి మిగులుతుంది. దానిని చిన్న చిన్న గోళీలుగా తయారుచేస్తారు. వాటినే పెల్లెట్లు అని పిలుస్తారు. ఆ పెల్లట్లను స్టీల్ ప్లాంట్లలోని బ్లాస్ట్ ఫర్నేసుల్లో ఉపయోగిస్తారు. ఎన్ఎండీసీకి ఛత్తీస్‌గఢ్‌లో ఇనప ఖనిజ గనులు ఉన్నాయి. అక్కడి నుంచి రద్దును ఇక్కడకు తెచ్చి పెల్లెట్లు తయారు చేస్తామని, వాటిని విశాఖపట్నం స్టీల్ ప్లాంటుతో పాటు పక్కనే నక్కపల్లిలో ఆర్సెల్లార్ మిట్టల్ పెట్టబోయే ప్లాంటుకు కూడా సరఫరా చేస్తామని అప్పట్లో ఎన్ఎండీసీ ప్రకటించింది. ఇది విశాఖ స్టీల్‌ప్లాంటుకు ఉపయోగపడుతుందని అప్పుడు ఎవరూ వ్యతిరేకించలేదు.

# పట్టణాల్లో 'పశు సంవర్ధకానికి' రాయితీలు



**అమరావతి, మార్చి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో పశు సంవర్ధక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పట్టణ ప్రాంతాల్లో డెయిరీ, గొర్రెలు/మేకల పెంపకం, పందుల పెంపకం, కోళ్ల పెంపకం వంటి కార్యకలాపాలకు అభివృద్ధి, బెటర్‌మెంట్ చార్జీల నుంచి పూర్తిగా మినహాయింపు కల్పిస్తూ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ఈ రంగాలను వాణిజ్య రియల్ ఎస్టేట్ కార్యకలాపాలుగా కాకుండా గ్రామీణ–పట్టణ ఆర్థిక వ్యవస్థలో భాగంగా గుర్తించిన ప్రభుత్వం, రైతులు, చిన్న వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో పశు సంవర్ధక యూనిట్లకు సంబంధించిన బిల్డింగ్ లైసెన్స్, అనుమతి ఫీజులను గ్రామ పంచాయతీల స్థాయికి సమానంగా తగ్గించారు. ఈ చర్యతో వ్యాపార సౌలభ్యం పెరగడమే కాకుండా, పట్టణ పరిసర ప్రాంతాల్లో పశు సంవర్ధక యూనిట్ల ఏర్పాటు సులభమవుతుంది. ఈ విధానం ద్వారా ఉత్పాదకత పెరగడం, రైతుల ఆదాయం పెరగడం, ఉపాధి అవకాశాలు విస్తరించడం సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. సమగ్ర, స్థిరమైన ఆర్థికాభివృద్ధికి ఇది దోహదం చేస్తుందని అధికారులు తెలిపారు.

# పంట నష్టంపై రెండు రోజుల్లో నివేదిక

**ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు**
**అకాల వర్షాలు, గ్యాస్ సరఫరాపై సీఎం సమీక్ష**
**కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్**




**అమరావతి, మార్చి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** : అకాల వర్షాలు, భారీ గాలులు, వడగళ్లతో రాష్ట్రంలో సంభవించిన పంట నష్టంపై రెండు రోజుల్లో పూర్తిస్థాయి అంచనాలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. గల్ఫ్ యుద్ధం నేపథ్యంలో ఎల్పీజీ గ్యాస్ సిలెండర్ల సరఫరాకు అంతరాయం రాకుండా చూడాలని చెప్పారు. శుక్రవారం ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అకాల వర్షాలతో 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు. వీటి విలువ రూ.40 కోట్లుగా అంచనా వేశారు. అలాగే 9 జిల్లాల్లోని 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో ఉద్యాన పంటలపైనా ప్రభావం చూపాయని తెలిపారు. అరటి, బొప్పాయి, మిర్చి, మామిడి, నిమ్మ, బత్తాయి, కూరగాయల పంటలు దెబ్బతినగా, రూ.23కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. మొత్తం నష్టం రూ.63కోట్లుగా అంచనా వేశారు. దీనిపై రెండు రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. యుద్ధం కొనసాగితే.. ఎల్పీజీ గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినే అవకాశం ఉందని, గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కొనేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఎల్పీజీ గ్యాస్ సిలెండర్ల సరఫరాకు అంతరాయం రానివ్వకుండా చూడాలని ఆదేశించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలు, విద్యా సంస్థలు, ఆలయాలు, అన్నక్యాంటీన్లు, అంగన్వాడీలకు గ్యాస్ సరఫరాలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.



# రాజధానితో 'చెడుగుడు'..!

**సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు బదిలీ**
**రాజధాని పనులు కీలక దశలో ఉండగా బంతాట**
**భూసమస్యల పరిష్కారంలో సీఆర్‌డీఏ కీలక పాత్ర**
**కొత్త కమిషనర్ వచ్చి.. వీటి గురించి తెలుసుకుని ఒక్కో చిక్కుముడి విప్పేది ఎన్నడు..?**
**కీలక సమయంలో చెడుగుడు తగదంటున్న రాజధాని రైతులు**




**విజయవాడ మార్చి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరావతి రాజధాని ప్రాజెక్టు పనులు దాదాపు ఐదేళ్లపాటు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధి ప్రక్రియ మళ్లీ పట్టాలెక్కింది. ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న రాజధాని పనులు చాలా కీలక దశలో ఉన్నాయి. ఇలాంటి తరుణంలో ఏపీ సీఆర్‌డీఏ కమిషర్‌గా ఉన్న కె.కన్నబాబును బదిలీ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే రాజధానిలో అభివృద్ధి పనులను పర్యవేక్షించాల్సిన సంస్థల మధ్య ఆధిపత్య పోరు మూడు ముక్కలాటలా తయారైంది. ఇది రాజధాని పనులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇలాంటి దశలో సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబును బదిలీ చేయడంతో గ్రూపుల ఆధిపత్యం రాజ్యమేలుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సంస్థల మధ్య పోరుపై ఇటీవలే 'ఆంధ్రజ్యోతి'లో 'కోల్డ్‌వార్' శీర్షికతో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కోల్డ్‌వార్ ప్రభావం ఇటీవల సీఆర్‌డీఏపైనా పడింది. దీంతో సీఆర్‌డీఏ పర్యవేక్షణలో ఉన్న చాలా పనులు, అధికారాలను ఏడీసీఎల్, ఏజీఐసీఎల్‌కు బదలాయించారు.

ప్రస్తుతం సీఆర్‌డీఏ దగ్గర ల్యాండ్, ప్లానింగ్ వి?భాగాలు మాత్రమే ఉన్నాయి. ఒకప్పుడు రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థగా కీలకంగా ఉన్న సీఆర్‌డీఏ పరిధి క్రమేణా తగ్గిపోయింది. గ్రూపుల పోరు కారణంగానే.. ఈ పరిస్థితి తలెత్తిందన్న విమర్శలు ఉన్నాయి. రాజధానిలో రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యత సీఆర్‌డీఏపై ఉంది. గతంలో అధికారులు చేసిన తప్పుల కారణంగా రాజధాని రైతులు ప్రస్తుతం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రాజధాని గ్రామాల్లో అమలుచేసిన భూసమీకరణ మినహాయింపు వ్యవహారం ప్రస్తుతం అతి పెద్దసమస్యగా మారింది. ఈ సమస్యలను సీఆర్‌డీఏ అధికారులు పరిష్కరిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో సీఆర్‌డీఏ కమిషనర్‌ను బదిలీ చేయడం విమర్శలకు తావిస్తోంది. కన్నబాబు స్థానంలో కొత్తగా వచ్చే కమిషనర్ వీటిని అర్థం చేసుకోవడానికిచాలా సమయం పట్టే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో రాజధాని రైతుల్లో అసహనం నెలకొనే ప్రమాదం ఉంది.

అదే అతిపెద్ద సమస్య

రాజధానిలో భూసేకరణ పరిధి విషయంలో ఒక్కో గ్రామానికి ఒక్కో రకంగా మినహాయింపు ఇచ్చారు. ఉదాహరణకు నెక్కల్లులో 6 ఎకరాలకు మాత్రమే మినహాయింపు ఇచ్చారు. మందడంలో 62 ఎకరాలను మినహాయించారు. మిగిలిన గ్రామాల విషయానికి వస్తే తుళ్లూరుకు 55 ఎకరాలు, రాయపూడికి 40.8 ఎకరాల వరకు మినహాయింపు ఇచ్చారు. లింగాయపాలెంలో 7.13 ఎకరాలు, నేలపాడులో 14 ఎకరాలు, వెంకటపాలెంలో 21 ఎకరాలు, అనంతవరంలో 40 ఎకరాలు, వెలగపూడిలో 26 ఎకరాల చొప్పున మినహాయింపు ఇచ్చారు. అన్ని గ్రామాలకు సమాన ప్రాతిపదికన మినహాయింపులు లేకపోవడం వల్ల.. ఈ గందరగోళాన్ని పరిష్కరించాలని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది తీర్చలేని సమస్యగా తయారైంది. అయితే ఈ అంశాలపై రైతులు న్యాయస్థానాలను ఆశ్రయించకుండా సీఆర్‌డీఏ అధికారులు సంయమనంతో వ్యవహరిస్తున్నారు. కొద్ది కాలంగా ఈ తప్పు సరిదిద్దటానికి సీఆర్‌డీఏ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పుడు కొత్త కమిషనర్ వస్తే.. ఈ సమస్య గురించి తెలుసుకోవడానికే చాలాకాలం పడుతుంది. పనులు వేగంగా సాగుతున్న సమయంలో... రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన కీలక తరుణంలో.. ఆధిపత్య పోరు కారణంగా సీఆర్‌డీఏ కమిషనర్‌ను బదిలీ చేసి చెడుగుడు ఆడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

**మార్చి 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శుక్రవారం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు రూ. 50 లక్షలతో నిర్మించిన న్రా పేషెంట్స్ కొరకు అదనపు గదులు, డైనింగ్ హాల్ ను ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో చీణూ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కౌంటర్
సినిమా
ఆదివారం 22 మార్చి 2026



## సాయి పల్లవితో కొత్త సినిమాను ప్రకటించిన మణిరత్నం.

కోలీవుడ్ లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. గతంలో ఓ సందర్భంలో సాయి పల్లవిని ప్రశంసించిన ఆయన అవకాశం వస్తే తాను తప్పకుండా ఆమెతో సినిమా చేస్తానని ప్రకటించారు. ఇప్పుడు ఆయన తన మాట నిలబెట్టుకున్నారు. ఉగాది పండగను పురస్కరించుకుని తన కొత్త సినిమాను అనౌన్స్ చేశారు మణిరత్నం. మద్రాస్ టాకీస్ బ్యానర్ పై రూపొందుతోన్న ఈ సినిమాలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్నాడు. 'మద్రాస్ టాకీస్' బ్యానర్ నిర్మిస్తున్న ఈ 23వ చిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. మణి రత్నం చివరిగా 'థగ్ లైఫ్' అనే సినిమా తీశారు. కమల్ హాసన్, శింబులతో తీసిన ఈ మల్టీ స్టారర్ సినిమా ఘోరంగా పరాజయం పాలైంది. దీనికి తోడు కమల్ కామెంట్స్ తో చాలా చోట్ల ఈ మూవీ రిలీజ్ కు నోచుకోలేదు. అయితే అంతకు ముందు ఆయన దర్శకత్వంలో వచ్చిన 'పొన్నియెన్ సెల్వన్', 'పొన్నియెన్ సెల్వన్ 2' చిత్రాలు సూపర్ హిట్ గా నిలిచాయి.కాగా థగ్ లైఫ్ తో నిరాశపర్చిన మణిరత్నం ఈ సినిమాతో తిరిగి ఫామ్ లోకి వస్తారని సినీ ప్రేక్షకులు ఆశిస్తున్నారు. న్నారు. ఈ చిత్రాన్ని 'మద్రాస్ టాకీస్' నిర్మిస్తోంది. ఇది ఆ సంస్థకు 23వ చిత్రం. ప్రస్తుతం 'రామాయణం' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న సాయి పల్లవి త్వరలో ఈ మూవీ షూటింగ్ లో జాయిన్ కానుందని సమాచారం. మరోవైపు ఈ చిత్రం కోసం విజయ్ సేతుపతి కూడా సిద్ధమవుతున్నారు. గతంలో విజయ్, మణి రత్నం 'చెక్క చివంత వానం' (తెలుగులో నవాబ్ ) చిత్రంలో కలిసి పనిచేశారు.







## మండే ఎండల్లో మిమ్మల్ని చలచల్లగా ఉంచే సూపర్ డ్రింక్స్..

వేసవిలో తీవ్రమైన వేడి కారణంగా డీహైడ్రేషన్, అలసట, నీరసం, ఒళ్ళు నొప్పులు, వడదెబ్బ, జీర్ణ సమస్యలతో సహా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అందువల్ల ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అదనపు శ్రద్ధ వహించాలి. కాబట్టి ఈ సమస్యల నుంచి శరీరాన్ని కాపాడుకోవడానికి చాలా మంది నీటి శాతం ఎక్కువగా ఉండే కాలానుగుణ పండ్లు, ఆకుకూరలను తింటారు. అంతేకాకుండా కొన్ని పానీయాలను తీసుకోవడం ద్వారా కూడా వేసవి అలసటను కూడా తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..నిమ్మ షర్బత్ -- ఆమ్ పన్నా

వేసవిలో దాహాన్ని తీర్చడానికి నిమ్మ షర్బత్ ఒక మంచి మార్గం. దీనిలోని విటమిన్ సి, ఎలక్ట్రోలైట్లు తక్షణ శక్తిని అందించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా పచ్చి మామిడితో చేసిన ఆమ్ పన్నాను కూడా తీసుకోవచ్చు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని చల్లబరచడమే కాకుండా వడదెబ్బ నుంచి రక్షించడంలో కూడా సహాయపడతాయి.

పుదీనా, దోసకాయ షర్బత్

వేసవిలో శరీరాన్ని చల్లబరచడానికి పుదీనా, దోసకాయతో చేసిన పానీయం తాగడం ఉత్తమం. ఈ రెండింటిలోనూ నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరాన్ని ఎక్కువ సేపు హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది శరీరానికి పోషణను అందించడమే కాకుండా వేడి నుంచి ఉపశమనాన్ని కూడా ఇస్తుంది.

కొబ్బరి నీళ్ళు

ఇందులో పొటాషియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక ముఖ్యమైన మూలకాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి. కాబట్టి వేసవిలో రోజుకు ఒకసారి కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల శక్తి స్థాయిలను కాపాడుకోవడానికి సహాయపడుతుంది.

చెరకు రసం

వేసవి కాలంలో అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాలలో చెరకు రసం ఒకటి. ఇందులో గ్లూకోజ్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ వంటి అనేక ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి.

మజ్జిగ

ఈ వేసవిలో మజ్జిగ తాగడం కూడా చాలా మంచిది. ఇది కడుపుకు చల్లదనాన్ని, తాజాదనాన్ని ఇస్తుంది. మజ్జిగ శరీరాన్ని చల్లబరచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఎసిడిటీ నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

పుష్కలంగా నీళ్లు తాగాలి

వేసవిలో అత్యంత ముఖ్యమైన విషయం పుష్కలంగా నీళ్లు తాగడం మంచిది. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ప్రతిరోజూ సుమారు రెండున్నర నుంచి మూడు లీటర్ల నీళు ్ల తాగాలి. శారీరక శ్రమ చేసేవారు ఇంకా ఎక్కువ నీళ్లు తాగాల్సి ఉంటుంది.



## ఈ ఆకులు కూరల్లో వేస్తే ఘుమఘుమలు..

ఆహారానికి రుచిని, సువాసనను పెంచడంలో కొత్తిమీరకు మించిన ఆప్షన్ లేదు. తక్కువ ధరలో లభించే ఈ ఆకుకూర ఆహారం రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. కొత్తిమీరలో విటమిన్లు ఎ, సి, కె, ఖనిజాలు, పీచుపదార్థం పుష్కలంగా ఉంటాయి. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మైగ్రేన్లు, తలనొప్పులు, థైరాయిడ్, మధుమేహం, కొలెస్ట్రాల్, అజీర్ణం, హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అనేక వ్యాధులను నయం చేయడంలోనూ కొత్తిమీర సహాయపడుతుంది.

కొత్తిమీర తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?

మధుమేహ రోగులకు ప్రయోజనకరం మధుమేహంతో బాధపడేవారికి కొత్తిమీర ఔషధం లాంటిది. దీని ఆకుల్లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో చురుకైన పాత్ర పోషించే ప్రత్యేక సహజ ఎంజైమ్‌లు ఉంటాయి. ఇందులో సహజ పీచుపదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆహారాన్ని నెమ్మదిగా జీర్ణం చేసి, చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నివారిస్తుంది. మీరు కావాలనుకుంటే, కొత్తిమీర ఆకులను రాత్రంతా నీటిలో నానబెట్టి ఆ నీటిని ఉదయాన్నే తాగవచ్చు.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది కొత్తిమీరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి వ్యాధులతో పోరాడే శక్తిని ఇస్తాయి. ఇవి హానికరమైన సూక్ష్మజీవులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడటానికి శరీరానికి సహాయపడతాయి. ఇది శరీర కణాలకు నష్టం జరగకుండా నివారిస్తుంది. దీంతో చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉంచుతుంది.

చర్మం కాంతి పెంపు కడుపులో పైత్యరసం లేదా ఆమ్లత్వం పెరిగితే దాని ప్రత్యక్ష ప్రభావం ముఖంపై కనిపిస్తుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు వంటి సమస్యలు వస్తాయి. కొత్తిమీర ఆకులకు చల్లదనాన్నిచ్చే గుణం ఉన్నందున అవి శరీరంలోని అధిక ఆమ్లాన్ని, పైత్యరసాన్ని శాంతపరుస్తాయి. ఇది శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరుస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది. ముఖంపై ఉన్న మచ్చలను తొలగిస్తుంది.

## ఒక్క నిమిషం కూడా వేస్ట్ చేయొద్దు..

ఐపీఎల్ 2026 సమరం మొదలవ్వకముందే మైదానంలో సెగలు పుడుతున్నాయి. గతేడాది ఛాంపియన్‌గా నిలిచి చరిత్ర సృష్టించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈసారి కూడా అదే జోరును కొనసాగించాలని గట్టి పట్టుదలతో ఉంది. ముఖ్యంగా కింగ్ విరాట్ కోహ్లీ తన సహచర ఆటగాళ్లలో స్ఫూర్తి నింపేందుకు రంగంలోకి దిగారు. మార్చి 28న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న తొలి మ్యాచ్‌కు ముందే ఆర్సీబీ క్యాంప్‌లో కోహ్లీ ఇచ్చిన పెప్ టాక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్సీబీ అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన వీడియోలో విరాట్ కోహ్లీ చాలా సీరియస్‌గా కనిపిస్తున్నారు. "గత రెండు మూడు ఏళ్లుగా మనం పడ్డ కష్టానికి ఫలితంగానే గతేడాది కప్పు గెలిచాం. కానీ ఈసారి అది ఇంకా కష్టతరం కాబోతోంది. ఎందుకంటే మిగతా జట్లన్నీ మనపై పగతో ఊగిపోతూ విరుచుకుపడతాయి. అందుకే ప్రాక్టీస్ సెషన్‌లో ఒక్క నిమిషం కూడా వృథా చేయొద్దు. రాబోయే రెండున్నర నెలలు మనమందరం 120 శాతం శ్రమించాలి" అంటూ తన టీమ్ మెయిన్‌సెట్‌ను మార్చేశారు. ఈ మాటలతో ఆర్సీబీ ప్లేయర్లు ఇప్పుడు ఫుల్ జోష్‌లో ఉన్నారు.

ఈ సీజన్‌లో ఆర్సీబీకి రజత్ పటిదార్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, విరాట్ కోహ్లీ ఒక మార్గదర్శిగా నిలుస్తున్నారు. హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ ఈసారి వేలంలో జట్టును మరింత పటిష్టం చేశామని ధీమా వ్యక్తం చేశారు. విరాట్, రజత్‌లతో కూడిన కోర్ గ్రూప్‌కు కొత్త ఆటగాళ్లు తోడవ్వడం జట్టుకు కలిసొచ్చే అంశమని ఆయన అభిప్రాయపడ్డారు. గతేడాది అహ్మదాబాద్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి తొలిసారి టైటిల్ గెలిచిన ఆర్సీబీ, ఈసారి కూడా అదే ఊపుతో సీజన్‌ను ప్రారంభించాలని చూస్తోంది.

చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన విరాట్ కోహ్లీ

ఐపీఎల్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని రికార్డుకు విరాట్ కోహ్లీ అతి సమీపంలో ఉన్నారు. ఇప్పటివరకు 267 మ్యాచ్‌ల్లో 8,661 పరుగులు చేసిన విరాట్, ఈ సీజన్‌లో మరో 339 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో 9,000 పరుగుల మైలురాయిని అందుకున్న తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టిస్తారు. ఇప్పటికే ఎనిమిది సెంచరీలు, 63 హాఫ్ సెంచరీలు చేసిన కోహ్లీ, గత మూడు సీజన్లలో వరుసగా 600కు పైగా పరుగులు చేయడం విశేషం. ఈసారి కూడా అదే ఫామ్‌ను కొనసాగిస్తే ఆర్సీబీ టైటిల్ డిఫెన్స్ సులభతరం అవుతుంది.

మార్చి 28న రసవత్తర పోరు

ఐపీఎల్ 2026 తొలి మ్యాచ్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే ప్రాక్టీస్ సెషన్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. కోహ్లీ బ్యాట్ నుంచి వస్తున్న మెరుపు షాట్లు చూస్తుంటే ఫ్యాన్స్‌కు పూనకాలు వస్తున్నాయి. ఒకవైపు పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నా, భారత్‌లో మాత్రం ఐపీఎల్ ఫీవర్ పీక్స్‌కు చేరుకుంది.




## ముంబై ఇండియన్స్ నంబర్ వన్.

ఐపీఎల్ అంటేనే ఫోర్లు, సిక్సర్ల వర్షం. సరిగ్గా ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు క్రికెట్ లవర్లను హుషారెత్తించే ఒక ఆసక్తికరమైన గణాంకం బయటకు వచ్చింది. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక సిక్సర్లు బాదిన టీమ్ ఏది అనే ప్రశ్నకు సమాధానం దొరికింది. ఈ రేసులో ముంబై ఇండియన్స్ అగ్రస్థానంలో నిలవగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. బ్యాటర్ల విధ్వంసానికి అద్దం పట్టే ఈ రికార్డుల వివరాలు చూద్దాం.

ముంబై ఇండియన్స్

ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టుగా పేరున్న ముంబై ఇండియన్స్ , సిక్సర్లు బాదడంలోనూ నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇప్పటివరకు ఈ జట్టు మొత్తం 1823 సిక్సర్లు బాది రికార్డు సృష్టించింది. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా వంటి పవర్‌ఫుల్ హిట్టర్లు ఈ జట్టులో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో కీరన్ పొలార్డ్ వంటి విధ్వంసకర ఆటగాళ్లు కూడా ఈ రికార్డులో కీలక పాత్ర పోషించారు. ముంబై టీమ్ అంటేనే ఆరంభం నుంచి ఆక్రమణ శైలిలో ఆడటం కాబట్టి, ఈ రికార్డు వారి ఖాతాలో చేరడం పెద్ద ఆశ్చర్యమేమీ కాదు.

ఆర్సీబీ

రెండో స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిలిచింది. విరాట్ కోహ్లీ వంటి స్టార్ ప్లేయర్ తో పాటు గతంలో ఏబీ డివిలియర్స్, క్రిస్ గేల్ వంటి ప్రపంచ స్థాయి హిట్టర్లు ఈ జట్టుకు ఆడటంతో ఆర్సీబీ ఖాతాలో 1774 సిక్సర్లు చేరాయి. ముంబైకి, ఆర్సీబీకి మధ్య తేడా చాలా తక్కువగానే ఉంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్సీబీ బ్యాటర్లు కనుక రెచ్చిపోతే, ముంబై రికార్డును అధిగమించే అవకాశం పుష్కలంగా ఉంది. ముఖ్యంగా చిన్నస్వామి స్టేడియంలో ఆడే మ్యాచ్‌లు ఆర్సీబీకి సిక్సర్ల వర్షం కురిపించడానికి బాగా కలిసివస్తాయి.

సీఎస్కే స్థానం ఏంటి?

చెన్నై సూపర్ కింగ్స్ ఈ జాబితాలో 1610 సిక్సర్లతో మూడో స్థానంలో ఉంది. ధోనీ నాయకత్వంలోని ఈ జట్టు ఎప్పుడూ నిలకడగా రాణిస్తూనే వస్తోంది. అయితే, గత కొన్ని సీజన్లలో సిక్సర్ల వేగం ముంబై, ఆర్సీబీలతో పోలిస్తే కొంచెం తగ్గింది. అయినప్పటికీ టాప్ 3లో నిలవడం సీఎస్కే బ్యాటింగ్ బలానికి నిదర్శనం. సురేష్ రైనా, షేన్ వాట్సన్, స్వయంగా ఎంఎస్ ధోనీ బాదిన భారీ సిక్సర్లు ఈ రికార్డులో ప్రధానంగా ఉన్నాయి.



Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In